**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు : 4 వెల : 2.00



# మరో 20 ఏళ్లు...

## సీఎం రేవంత్ రెడ్డి సంచలనం



వరంగల్ ల్లో జరిగిన బిఆర్ఎస్ మీటింగ్ లో కేసీఆర్ మాట్లాడిన మాటలకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ తను మరో 20 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని అన్నారు. అరెస్టులు చేయమని డిమాండ్ వస్తోందని అరెస్టులు చేయలేనని తెలిపారు. తాను కమిట్‌మెంట్ ఇస్తే చేసి తీరుతానని వెల్లడించారు. అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానన్నాను.. ఇప్పించానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాము చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనుకపడ్డామన్నారు. ఆప్షన్ లేకే కొందరు అధికారులను కొనసాగిస్తున్నామని చెప్పారు. అధికారం పోయింది అనే బాధతో మాట్లాడినట్టు ఉంది కేసీఆర్ స్పీచ్ అని%శౌ% కేసీఆర్ స్పీచ్ లో పస లేదని చురకలు అంటించారు. ఈ ప్రపంచంలో ఇందిరా గాంధీకి మించిన యోధురాలు లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసీఆర్, మోడీ ఇద్దరూ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడతారని వెల్లడించారు. నాకు, రాహుల్ గాంధీకి మధ్య మంచి రిలేషన్ ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . దీనిపై ఎవరినీ నమ్మించాల్సిన అవసరం నాకు లేదని తేల్చి చెప్పారు.

# భారత సైన్యం ఉత్సాహంగా ఉంది



భారత సైన్యం దేనికైనా సిద్ధంగా ఉందని ప్రధాని మోడీతో రాజ్‌నాథ్ చెప్పారు. త్రివిధ దళాలు చాలా ఉత్సాహంగా ఉన్నాయని అన్నారు. కాగా, పెహల్గాం ఉగ్రదాదిలో దాదాపు 28 మంది టూరిస్టులను మృతిచెందారు. ఇది పాక్ దుశ్చర్యగా భావించిన కేంద్రం పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించింది. వ్యాపార సంబంధాలను తెంచుకోవడంతో పాటు ఇండియాలో ఉన్న పాకిస్తానీలు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు పాక్ కూడా భారత్‌పై ఆంక్షలు విధించింది. పాక్‌లో స్థిరపడిన భారతీయులను అక్కడినుంచి బలవంతంగా పంపిచేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కుమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు టూరిస్టులపై కాల్పులు జరిపిన టెర్రరిస్టుల కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ, సీఆర్పీఎఫ్ బలగాలు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# వృద్ధ దంపతుల కోసం

## కోర్టు బయటకు వచ్చి న్యాయమూర్తి విచారణ




ఓ కేసు నిమిత్తం కోర్టుకు వచ్చిన వృద్ధ దంపతులను చూసి చలించిపోయిన న్యాయమూర్తి కోర్టు హాలు నుంచి బయటకు వచ్చి విచారించారు. ఈ అరుదైన ఘటన నిజామాబాద్ జిల్లా, బోధన్లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అదనపు కట్నం కేసు విషయంలో కోడలు, అత్త, మామపై కేసు పెట్టింది. ఈ కేసు విచారణ నిమిత్తం కోర్టుకు వచ్చిన వృద్ధ దంపతులు నడవలేని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న జెఎఫ్‌సిఎం న్యాయమూర్తి సాయి శివ కోర్టు బయటకు వచ్చి ఆటోలో ఉన్న వృద్ధ దంపతుల నుంచి వివరాలను సేకరించారు. కాగా, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతుల వద్దకు కోర్టు హాలును విడిచి న్యాయమూర్తే స్వయంగా వచ్చి విచారణ చేపట్టడం ఆయనలోని మానవతా దృక్పథాన్ని చాటుకుంది. ఈ సంఘటనను చూసిన పలువురు న్యాయమూర్తిని కొనియాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనతోపాటు మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్ కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన కెసిఆర్ కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్ఎ లను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. ఇపుడు తగుదునమ్మా అంటూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతాయనే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ. 2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూ%శీ%కుంట నర్సారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్ ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME
**కార్తీకేయ సోలార్ పవర్**
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షేడ్ మీద 200-250 SFT

V-GUARD | TATA POWER SOLAROOF | adani Solar | PREMIER SOLAR

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది

SBI | Union Bank of India | TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## జన్మదినోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న టౌన్ సిఐ



**వేములవాడ , ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)** పుట్టినరోజు సందర్భంగా వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ శ్రీ స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ సి.ఐ కి స్వామి వారి కండువా అందజేయగా, అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందించారు. వీరితోపాటు ఆలయ పరిశీలకులు ఎన్ రాజేందర్, జి గిరిబాబు మరియు ప్రోటోకాల్ సిబ్బంది ఉన్నారు.

## సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..



**-ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,**
**-209 దరఖాస్తుల స్వీకరణ,**

**వేములవాడ , ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 26, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ శాఖకు 13 చొప్పున, తహసిల్దార్ కోనరావుపేట, తంగళ్ళపల్లికి 11 చొప్పున, సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయానికి 8, ఎస్పీ ఆఫీస్, తహసిల్దార్ ముస్తాబాద్ కు ఏడు చొప్పున, ఆయా ఇతర శాఖలు, విభాగాలకు కలిపి మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ




**గజ్వేల్ ఏప్రిల్ 28( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ మాత శిశు హాస్పిటర్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియర్ చైర్మన్ గోలి సంతోష్,లయన్ రాధాకృష్ణ, లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా లయన్స్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ 4 వ సంవత్సరం 302 వరోజుకు చేరుకుందని,ఈరోజు ప్రముఖ రచయిత గాయకుడు రాయారావు విశ్వేశ్వర రావు మంజుల దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారంతో పాటు బిర్యానీ అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ పంతులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ రాంఫనిధర్ రావు, లయన్ డాక్టర్ కుమారస్వామి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ సామ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి




**గజ్వేల్ ఏప్రిల్ 28( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థులనారు సోమవారం కీర్తిశేషులు ఉప్పల తారబాయి పెద్ద ఖర్మ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కీర్తిశేషులు తారాబాయి చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ బాబు, నంగునూరి సత్యనారాయణ, కొమురవెల్లి సుధాకర్, అయిత సత్యనారాయణ, లయన్ మల్లేశం గౌడ్, కైలాస ప్రభాకర్,దొంతుల సత్యనారాయణ, ఆదిమూలం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదరుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు




**నార్సింగి,(మన వార్తా ప్రతినిధి నరేందర్)** ఏప్రిల్ 28 : లబ్దిదారుడి కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ జప్తి శివునూరు గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా సోమవారం అందజేశారు. జప్తి శివునూరు మధిర గ్రామమైన సరోజిని నగర్ కు చెందిన మేకల సాయి కిరణ్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా చాంద్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు లబ్ధి దారుడి తండ్రి అయిన మేకల కృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని, పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. చెక్కును మంజూరు చేయించి నందుకు మేకల కృష్ణ ఎమ్మెల్యే రోహిత్, చెక్కు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన చాంద్ పాషా, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, చందూ యాదవ్, షేక్ రుక్కుద్దీన్, మేకల కార్తీక్ యూత్ అధ్యక్షుడు మైలారం సిద్ది రాములు, పాపయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆలయ ఈఓ కె.వినోద్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర సరస్వతి స్వామి వారిని దర్శించుకొనెందుకు శృంగేరి వెళ్లిన నేపద్యంలో కొల్లూరు శ్రీ మూకాంబిక అమ్మవారి దర్శనము చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ట్రస్టు చైర్మన్ శాలువతో సత్కరించి ప్రసాదం అందజేసిన అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్ ను పరిశీలించి వేములవాడ రాజన్న ఆలయం లో నూతనంగా నిర్మించబోవు నిత్యాన్నదాన సత్రం కూడా ఈ మాదిరిగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆర్కిటెక్, చీఫ్ ఇంజనీర్ స్థాపతి , ఆలయ అధికారులకు సూచనలు చేసినారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి..




**-కలెక్టర్ సందీప్ కుమార్...**
**-చంద్రంపేటలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

**వేములవాడ , ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)** భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం, భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు.ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఇన్చార్జి తహసిల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ కేంద్రం ప్రారంభించిన డాక్టర్ శ్రీధర్



**జహీరాబాద్, ఏప్రిల్ 28 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సై క్షయ వ్యాధి నివారణ కేంద్రాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లడుతూ క్షయ వ్యాధి ఉన్న రోగులతో కలిసి ఉన్న 18 సంవత్సరాలు నిండిన అందరికి సై టిబి నిర్ధారణ పరీక్ష ద్వారా గుర్తించి క్షయ వ్యాధి నివారణ మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. సై టిబి పరీక్షలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని జహీరాబాద్ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ మానస, డాక్టర్ మహమూద్ అలీ, డాక్టర్ షరీఫ్, కాంట్రాక్టు ఉద్యోగుల పర్యవేక్షకులు గౌస్ పాషా, సిబ్బంది జేమ్స్, షాఖీర్, బండి సుధాకర్, దండయ్య, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాలలో వైద్యాధికారుల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం



**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి** బస్తీ దవాఖానాలలో వైద్యాధికారుల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం యాదాద్రి భువనగిరి జిల్లాలో 04 బస్తీ దవాఖానాలందు వైద్యాధికారుల పోస్టులకు దరఖాస్తులు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు. ఎంబీబీఎస్ అర్హత కలిగి కాంట్రాక్ట్ పద్ధతిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటి ద్వారా నియామకం చేయనున్నందున అర్హత కలిగిన అభ్యర్ధులు దరఖాస్తులను అందించాలన్నారు. సమద్ చౌరస్తా , జగదేవపూర్ గడ్డ ,హనుమాన్ వాడ పోస్తులు భువనగిరి జిల్లా కేంద్రంలో కాగా , మరొక బస్తి దవాఖాన చౌటుప్పల్ లో ఉందన్నారు. దరఖాస్తులను తేది:29-04-2025 నుండి 01-05-2025 వరకు స్వీకరించనున్నామని , ప్రొవిజినల్ మెరిట్ లిస్టు ప్రదర్శన ( పరిశీలనకు మరియు ఆక్షేపణలు, అభ్యంతరముల స్వికరణకు) తేది: 06-05-2025 నుండి 07-05-2025 వరకు ఉ ంటుందన్నారు. ఫైనల్ మెరిట్ లిస్టును తేది: 12-05-2025 ప్రదర్శనకు ఉంచుతామన్నారు. సర్టిఫికేట్ ల పరిశీలన కౌన్సిలింగ్ అప్పాయింట్మెంట్ ఆర్డర్ కొరకు తేది: 14.05.2025 న చేపడతామని పూర్తి వివరముల కొరకు వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నిజాంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 28**
నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ముచ్చర్ల కల్పన ,కు 54 వేలు,చల్మెడ గ్రామానికి చెందిన కటికేమల్లికార్జున్ కు18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బక్కన్న గారి లింగం గౌడ్,శ్రీ తిరుమలయ్య ఆలయ చైర్మన్ రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, డైరెక్టర్లు బాజా రమేష్,చాట్లపల్లి ఎల్ల గౌడ్, కాకి రాజయ్య,బాజా నాగరాజు, దేశెట్టి లింగం, మెట్టు వెంకటేష్, జలంధర్,దేశెట్టి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు



**-నిజాంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి..**

**నిజాంపేట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 28**
వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన రథోత్సవ భారీ బహిరంగసభ టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కార్యకర్తలను నాయకులను ప్రజలకు మంచి సందేశాన్ని ధైర్యాన్ని కలిపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి రాబోయేకాలంలో మన పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.భారీ బహిరంగ సభ విజయవంతం చేయడంలో భాగ్య స్వాములైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నిజాంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి,ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీని తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ ఓ ప్రశాంత్



**చేగుంట (మన వార్త ప్రతిని నరేందర్) ఏప్రిల్ 28**
చేగుంట మండలంలోని పెద్ద శివునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ పరిశీలించారు, లబ్ధిదారుల జాబితా చూస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపికైన వారి ఇళ్లస్థలాలను, ఇండ్లను, ఆయన పరిశీలించారు,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు, ముదాం నాగరాజు, తలారి మహేందర్, అప్పల శ్రీనివాస్, ఎర్ర సిద్ధరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాల బంజర గ్రామ శాఖ సిపిఎం పార్టీ మాజీ శాఖ కార్యదర్శి సూర్యం మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28( మన వార్త ప్రతినిధి )**
సుజాత నగర్ మండలం మాల బంజర గ్రామ సిపిఎం పార్టీ మాజీ శాఖ కార్యదర్శి గడిదేసి సూర్యం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి పార్థివదేహాన్నికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ పార్టీ జెండా కప్పి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ పూలదండ వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కున్సోత్ ధర్మ మాట్లాడుతూ గడదేశి సూర్యం గత 40 సంవత్సరాల నుంచి మన ప్రియతమ నాయకులు అమరజీవి కాసాని అయిలయ్య నాయకత్వంలో అనేక కూలీ పోరాటాలు నిర్వహించడంలో సూర్యం గారు ముందున్నారు పార్టీ చెప్పిన పని తప్పకుండా చేసినటువంటి నాయకుడు సూర్య తుది శ్వాస వరకు పార్టీ తోనే ఉన్న నాయకుడు సూర్య అని ఆయన చనిపోవడం చాలా బాధాకరమని వారికి కుటుంబ సభ్యులు సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ నర్రా శివరామకృష్ణ కొండె కృష్ణ శాఖ కార్యదర్శి తగరం రమేష్. శాఖ కార్యదర్శి లిక్కి నాగరాజు ప్రముఖ లాయర్ గడిదేసి కాంతయ్య గారు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క



**జైనూర్ : ఏప్రిల్ 28 ( మాన వార్త )** కెరమెరి మండలం జోడేఘాట్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సిఆర్టి గా పనిచేస్తున్న కనక కాశీరాం ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాశీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేలా చూస్తానని భరోసానిచ్చారు.సుగుణక్క వెంట జైనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖీద్, నాయకులు గంగారాం, బాబు పఠాన్, హైదర్, సిద్దు, గణపత్, ధర్ము, కనక ప్రతిభ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి...



**-అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి...**

**-మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సోమ వారం రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును పర్యవేక్షించేందుకు భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు సెంటర్ , వలిగొండ మండలంలోని సంగెం గ్రామం లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అలాగే చౌటుప్పల్ మండలం నక్కలగూడెం గ్రామంలో పిఏసిఎస్ , పెద్ద కొండూరు గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. వసతుల కల్పనపై రైతులను అడిగి తెలుసుకుంటూ , నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. రైతులు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. తదనంతరం అధికారులతో మాట్లాడుతూ రైతుల తెచ్చిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమ శాతాన్ని పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లో రైతు పేరు ధాన్యం వివరాలు సెల్ నెంబరు తప్పనిసరిగా ఉండి తీరాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తూ అదేరోజు రవాణా చేపట్టి మిల్లర్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు కొనుగోలు కేంద్రం నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28 ( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటమే కాక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మనల్ని పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు.గత నాలుగు రోజులుగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామ గ్రామాన పర్యటించి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభలకు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతమెయిందని పేర్కొన్నారు.తన నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ ను చూడలేదని,నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని,తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు.కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంహర్షణీయమన్నారు.. నా పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు.నియోజక వర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదని హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్.నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తాం.వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

## కర్ణాటక రాష్ట్రంలో ని కటీల్ దుర్గాపరమేశ్వరి ఆలయం ను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
మంగళూరు నుండి 20 కిలోమీటర్ల దూరంలో కటీల్ లోని ప్రసిద్ధ దుర్గాపరమేశ్వరి ఆలయం ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ ఈఓ కె .వినోద్ మరియు ఆర్కిటెక్ ,స్థాపతి మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించి దర్శించుకున్నారు, ఈ నేపద్యంలో అక్కడ పూజాది కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు.

# విజయోత్సవ సభను విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ వరంగల్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవాల మహాసభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బత్తుల వీరయ్య ఇదే తరహాలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు .త్వరలో చేపట్టబోయే పార్టీ అన్ని కార్యకలాపాలకు యువత యువకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు చురుకుగా పని చేయాలని ఆయన హితవు పలికారు.మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలో వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.వరంగల్ గడ్డపై లక్షలాదిగా తరలివచ్చిన అశేష ప్రజా జనానికి లక్షలాదిగా తరలివచ్చిన జనాలకు ఆయన ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు రాబోవు రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఇదే స్పూర్తితో కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలకు ని లువైన పార్టీ బి ఆర్ఎస్ పార్టీ అని ఆయన కొనియాడారు రజ తోత్సవ సభకు కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటానని వారికి వెన్నుదండగా ఉండి ప్రతి విషయంలో కార్యకర్తకు అండగా నిలుస్తానని ఆయన మాట్లాడారు

# అప్పుల బాధతో చెరువులో పడి యువకుడు మృతి



**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 28**
చిన్న శంకరంపేట చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న మనోవేదన, కుటుంబ సభ్యులు భూమిని అమ్మనీయకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధిలో గవలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది, గబలపల్లి గ్రామానికి చెందిన లింగాపురం సురేష్ (35) గవలపల్లి చెరువులో పడి మృతి చెందాడు, మృతుని భార్య శ్రీ జన్య ఫిర్యాదు మేరకు చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు,

# కాంగ్రెస్ నాయకులు కోర్టులో హాజరు..




**జమ్మికుంట, ఏప్రిల్ 28( మన వార్త ప్రతినిధి):**
బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు, ధర్నా లు, రాస్తా రోకోలు, దీక్షలు చేసిన కాంగ్రెస్ నాయకుల మీద అక్రమ కేసులు, బైండోవర్ లు రోజు కోర్టు మెట్లు ఎక్కడమే ఆనవాయితీగా మారిందని కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు అన్నారు.హుజురాబాద్ కోర్టులో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలలో బాగంగా అప్పటి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేశామని చెప్పారు.అందులో భాగంగానే బీ ఆర్ ఆర్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు హుజూరాబాద్ కోర్టులో హాజరైనట్టు చెప్పారు. కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైవస్ చైర్మన్ దేశిని అయిలయ్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, ఎండి.సలీం, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సెల్ ఎం డి . అఫ్సర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సొల్లు బాబు, హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్ప లత, జిల్లా మహిళా నాయకులు అలేటి సుశీల, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోడెం రజిత,మహేశ్వరీ తదితరులు వున్నారు.

# పాల్గం మృతులకు కొవ్వొత్తులతో నివాళి



**జమ్మికుంట, ఏప్రిల్ 28 ( మన వార్త ప్రతినిధి):**
**-కాశ్మీర్ పాల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు..**
బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాశ్మీర్ పాల్గంలో ఉగ్రవాదులు పర్యటకులను హిందువా ముస్లిమా అని అడిగి 26 మందిని అతి దారుణంగా కాల్చి చంపడం హేమనీయ చర్య అని అన్నారు.కాశ్మీరు అందాలు చూడడానికి టూరిస్టులు వివిధ దేశాల నుండి రాష్ట్రాల నుండి ఆ ప్రాంతానికి వస్తారని తెలిసి ఆ ప్రాంతంలో భద్రత ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాకిస్తాన్ కు దెబ్బ మీద దెబ్బతీసి ఇండియా శక్తి నీ తెలిసేలా చేయాలని కోరారు. అదేవిధంగా కొన్ని సంవత్సరాలుగా రాజకీయ పార్టీల అధికారం కొరకు ఇండియాలో నివసిస్తున్న వారి మధ్య మత సమస్యలు సృష్టిస్తూ కుల సమస్యలు సృష్టిస్తూ ఈరోజు పార్టీలు వివరిస్తున్న తీరు. పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో పాల్గొన్న 26 మంది హిందువులను చంపితే ఇండియాలో ఉన్న మన ముస్లిమ్స్ సోదరులు వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. మన దేశం మీద ఏ దేశానికైనా చెందిన ఉగ్రవాదులు దాడి చేస్తే ఇండియాలో ఉన్న మనమందరం ఇదే ఐక్యమత్యంతో పోరాడాలని తెలిపారు. ఇండియాలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు అందరం ప్రేమ ఆప్యాయతలతో బ్రతుకుతుంటే పాకిస్తాన్ ఉగ్రవాదులు ఓరువలేక మన ఐక్యతని దెబ్బతీయడానికి మనల్ని వేరు పరచడానికి. హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి పాకిస్తాన్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానరాశి జాన్, తూర్పాటి పోచాలు,తూర్పాటి మారయ్య,తూర్పాటి జంపయ్య, తూర్పాటి శంకర్,సమ్మయ్య, రవి, సాంబయ్య,పత్తి పాపారావు, పర్వతం కనకయ్య,పర్వతం రాజేష్,రావుల సమ్మయ్య, రేవెల్లి నివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి



**-అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి...**
**ములుగు ఏప్రిల్ 28 మనవార్త**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు.ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు.లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ, అజిత్



కేంద్ర ప్రభుత్వం జనవరి 25న పద్మ అవార్డులని ప్రకటించింది. ఈ పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. తెలుగు హీరో బాలకృష్ణ, తమిళ హీరో అజిత్.. పద్మ భూషణ్ అవార్డులని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. బాలయ్య.. తెలుగుదనం ఉట్టిపడేలా పంచెకట్టులో కనిపించారు. అజిత్ బ్లాక్ కలర్ సూట్ వేసుకున్నారు.బాలకృష్ణ ప్రస్థానం చూస్తే.. తాతమ్మ కల (1974) సినిమాతో నటుడిగా పరిచయమయ్యారు. 14 ఏళ్ల వయసులో తండ్రి రామారావుతో కలిసి నటించారు. సాహసమే జీవితం సినిమాతో హీరోగా మారారు. వందకు పైగా సినిమాలు చేశారు.రీసెంట్ టైంలో అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో వరుస విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం అఖండ 2 చేస్తున్నారు. హిందూపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గానూ సేవలందిస్తున్నారు.